మీ సమస్యలకు... ప్రశ్నలకు

# యేసే జవాబు

## విషయ సూచిక

ఎడిటర్ కలం నుండి ........ 2

కుటుంబము........ 3

ప్రేమ ........ 5

నీ కృప నన్ను ఆదరించును........ 6

**TENSION FREE THROUGH MEDITATION** ........ 7

**WHAT IS LIFE ?**........ 8

నిత్య సత్యాలు ........ 9

**THE FORGOTTEN CHILD** ........ 10

యెఫ్తా కుమార్తె........ 11

విలియంకేరి........ 13

సాక్ష్యాలు / పుట్టినరోజు........ 15

ప్రార్థించండి........ 15

# ఎడిటర్ కలం నుండి...





ప్రభువునందు ప్రియులైన "యేసే జవాబు" పాఠకులకు, శ్రేయోభిలాషులకు క్రీస్తు నామమున శుభమని చెప్పి వ్రాయునది,

దేవుని మహా కృప వలన, ఆయన ఇచ్చిన వాగ్దానమును బట్టి సంఘ పరిచర్య "తొలకరి వాన T.V. పరిచర్య, పత్రిక పరిచర్యలను ఎంతో ప్రోత్సాహకరంగా ఆశీర్వాదకంగా మీ అందరి ప్రార్థనల ద్వారా మరియు సహకారంతో ముందుకు కొనసాగింపజేయుచున్నాము.

ఈ నేపథ్యంలో మన "స్తుతి ప్రార్థన మందిరం" ప్రైయిజ్ ప్రేయర్ ఫెలోషిప్ Praise Prayer Fellowship శాఖోపశాఖలుగా విస్తరించబడాలని ప్రార్థించండి, సహకరించండి. ఆ నీడలో బ్రతుకుతూ అనేకులను బ్రతికిస్తూ క్రీస్తునందలి విస్వాస ఫలాలు ఫలించేవారుగా వుండాలి. దినదినము నీతియుక్తముగాను, కృపాసహితముగాను పరిమాణంలోను వృద్ధిచెందుతూ ఈ సువిశాల ప్రపంచమంతట సువార్త ప్రకటించబడి, ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో ధన, ఘన, జ్ఞాన ప్రాణాలా ద్వారా మహోన్నతుడైన దేవునికి మహిమ కలుగుటకు తోడ్పడవలెను అనే సదుద్దేశంతో చేపట్టినవే ఆత్మీయ కార్యక్రమములు.

**- ఎడిటర్ రెవ. జేసుదాస్**

అంకిరెడ్డిపాలెం.

# కుటుంబము - *Family*

దేవుడు భూమిమీద కుటుంబమును ఒక అద్భుతమైన వ్యవస్థగా రూపొందించి స్థాపించాడు. సృష్ట్యాదిలో ప్రారంభమైన ఈ వ్యవస్థ సృష్టి అంతము వరకు కొనసాగుతుంది. వాస్తవానికి భూమి ఉన్నంతవరకు కూడా ఈ వ్యవస్థ కొనసాగుతుంది. (ఆదికాండము 5 : 1, 2; 10 : 1-5) సృష్ట్యాదిలో దేవుడు మానవుని స్త్రీనిగాను పురుషునిగాను సృజించి, వారు అభివృద్ధి పొంది విస్తరించునట్లుగా ఆశీర్వదించాడు. భార్యాభర్తలు కుటుంబమునకు పునాదిరాళ్ళు. కుటుంబ వ్యవస్థను దేవుడే స్వయంగా ఏర్పాటుచేసినందున, ఆ కుటుంబంలోని వ్యక్తులు ఎలా నడుచుకోవాలో ఎలా ప్రవర్తించాలో దేవుడు తన వాక్యంలో స్పష్టంగా వ్రాయించాడు. ఆ సూచనలను మనము పాటించినప్పుడు, మనపట్ల ఆయన ఉ ద్దేశములు నెరవేర్చబడతాయి. ఆ సూచనల వ్యక్తిగతంగా మనందిరికీ అన్వయించబడతాయి.

ఇశ్రాయేలు ప్రజలను ఉద్దేశించి వ్రాయబడిన ద్వితీయోపదేశకాండము 6వ అధ్యాయములోని మాటలలలో ఆ సూచనలు బహుస్పష్టంగా మనముందుంచ బడ్డాయి. "నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ ఇంట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను; సూచనగా వాటినీ నీ చేతికి కట్టుకొనవలెను" (5-7వ).

ఈ సూచనలలో కుటుంబ వ్యవస్థకు సంబంధించిన అన్ని అంశాలు ఇమిడి ఉన్నాయి. వీటిలోని ప్రాముఖ్యమైన అంశాలను గురించి క్లుప్తంగా చర్చిద్దాం. మొదటిగా, కుటుంబ వ్యవస్థలో మనము ప్రేమామయుడైన దేవునితోటి

ప్రేమపూర్వకమైన సంబంధమును కలిగివుండాలని ఈ మాటలు మనకు తెలుపుతున్నాయి. ప్రతి క్రైస్తవ గృహములోను సంతోష సమాధానాలు నెలకొని వుండాలని దేవుడు ఆశిస్తున్నాడు. కుటుంబము దేవునితోటి సన్నిహిత సంబంధములో కొనసాగినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. ఆయనతో సన్నిహితంగా నడుచుట అనుననది మన జీవితాలను శక్తివంతంగా ప్రభావితం చేస్తుంది. కుటుంబములోని వ్యక్తులందరూ అలా దేవునితో సన్నిహితంగాను నడిచినప్పుడు, వారందరూ ఆయనలోని సంతోష సమాధానములను వ్యక్తిగతంగాను సమిష్టిగాను అనుభవించి ఆనందించగలరు. క్రీస్తులేకుండా వ్యక్తులలో గాని, కుటుంబంలోగాని శాంతి ఉండదు, సంతోషము ఉండదు, సమాధానము ఉండదు. క్రీస్తు మనలో నివశించినప్పుడు, మనలోని స్వయం స్వార్థం అనేవి మననుండి దూరంగా పారిపోతాయి. క్రీస్తు మనలోను మన కుటుంబాలలోను ఉన్నప్పుడే, మనము సమస్తమును చేయగలము. “నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను” (ఫిలిప్పీ 4 : 13)

**- ఎడిటర్ రెవ. జేసుదాస్**

# మార్నింగ్ ప్రేయర్ సెల్

ప్రతిరోజు ఉదయం 5గం.నుండి 6గం. వరకు మీ కొరకు ఏర్పాటు చేసియున్న మార్నింగ్ ప్రెయర్ సెల్ 12మంది ప్రార్ధన యోధులతో మరియు రెవ. జేసుదాసుగారు, మార్త జేసుదాసు గారు (తొలకరి వాన) మీతో ముఖాముఖిగా మాట్లాడి మీ సమస్యల కొరకు ప్రార్ధన చేస్తారు. ఫోన్ చేసి మీ సమస్యల నుండి విడుదల పొందగలరు

# ప్రేమ – LOVE

1. ప్రేమంటే నువ్వునప్పుడు నీ చూపులో, నువ్వు లేనప్పుడు నీకై ఎదురు చూపులో గడపటం.
2. ప్రేమంటో రెండు అక్షరాల మధ్య ఇమిడివున్న భావం కాదు.
3. అమ్మ ఒడిలో ఆదమరచి నిదురిస్తున్న పసిపాపను చూసే ఆ తల్లి చూపులో ఉన్న భావమే ప్రేమ.
4. నిన్ను నేన్ను ప్రేమించాను. అందుకు ఈ రోజు బాధపడుతున్నాను. అనే భావన రాకుండా వుండటమే.
5. ప్రేమ ఒక ఎండమావి దాని కోసం పరుగెత్తితే దాహం పెరుగుతుంది తప్ప తరగదు.
6. ఆలోచనకి, ఆవేశానికి మధ్య సంఘర్షణ.
7. 'నీ హృదయాన్ని నాకివ్వు. నా కన్నీటిని నీకిస్తాను' అనిపించే భావం.
8. యవ్వనంలో పుట్టి, వృద్ధాప్యంలో అంతమయ్యేది.
9. ఇద్దరు వ్యక్తుల మధ్య ఏర్పడే అనుబంధం
10. స్త్రీ, పురుషుల మధ్య మాత్రమే అయితే, శారీరక అవసరాలు తీర్చుకోవడానికి తొలిమెట్టు.
11. నిజమైన ప్రేమంటే కేవలం రెండు మనసులు మధ్య జరిగే ప్రక్రియ.
12. మాటలలో చెప్పలేని అందమైన అనుభూతి.

**సబ్ ఎడిటర్**

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# నీ కృప నన్ను ఆదరించును గాక. కీర్తన 119.76

ఒకసారి ఒక భక్తురాలు చాలా సమయం కన్నీటి ప్రార్ధన చేసుకొని తనకు కలిగిన బాధను బట్టి చాలా ఆవేదనలో నుండి త్వరగా తేరుకో లేకుండా, బైబిలు గ్రంథం చేతబట్టుకొని కూర్చుంది. ఎదురుగా ఒక మూల చిన్నగూడు ఉన్నది. అప్పుడే ఆ గూటిలో నుండి ఒక చిన్న రంధ్రములో నుండి ఒక తుమ్మెద బయటకు రావడానికి చాలా కష్టపడుతూ ఉన్నది. తుమ్మెద పెద్దగా ఉన్నది గాని బయటకు వచ్చే దాని ద్వారం చాలా చిన్నగా ఉన్నది ఆ రంధ్రం అంత చిన్నగా ఉండుట వలన ఆ తుమ్మెద బయటకు రావడానికి చాలా కష్టపడుతూ ఉన్నది. అప్పుడు ఆ ప్రార్థనా పరురాలైన ఆ తల్లి కష్టపడుతూ ఉన్నది. అప్పుడు ఆ ప్రార్థనాపరురాలైన ఆ తల్లి మనస్సు జాలితో నిండిపోయింది. ఆ గూడు దగ్గరకు వెళ్ళి చిన్నగా బ్లేడుతో ఆవైపు, ఆవలవైపు కోసి ఆ తుమ్మెదను బయటకు తీసింది, బయటకు తీసిన తరువాత ఆ ప్రార్థనాపరురాలైన తల్లి ఎంత సంతోషించిందో, కాని పదినిమిషాలకు ఆ సంతోషము కాస్త దుఃఖమునకు దారితీసింది. ఎందుకో మొదట అర్థం కాలేదు. ఆ తుమ్మెదను బయటకు తీసిన పదినిమిషాల్లో ఆ తుమ్మెద ఎగరలేక రెక్కలు విచ్చుకోలేని కారణం చేత చనిపోయింది. అప్పుడు దేవుడు మాట్లాడుచూ ఉన్నాడు ఆ తల్లితో, నేను జాలి, ప్రేమ లేని వాడుగా నీ దృష్టికి కనిపించాను కదా ? ఆ తుమ్మెదను నీవు చూసినప్పుడు దేవుడు ఏమిటి ?

ఇంత తుమ్మెదకు అంతచిన్న రంధ్రం ఏర్పాటు చేసాడు ? అనుకొనే కదా . ఆ గూటిని బ్లేడుతో రెండు ప్రక్కల చీల్చి ఆ తుమ్మెదను బయటకు తీసావు. గాని నీవు ఆ తుమ్మెదను ఎగిరించలేకపోయావు కనీసం బ్రతికించలేకపోయావు. దానికి కారణం అది చనిపోయాక అర్థం అయ్యింది నీకు. ఆ తుమ్మెద బయటకు రావడానికి చిన్న రంధ్రం ఏర్పాటుచేయకపోతే దాని రెక్కలకు అంటుకున్న జిగురు పదార్థం ఎలా పోతుందనుకున్నావు ? ఆ జిగురు పదార్థం పోకపోతే అది రెక్కలు ఎలా విప్పుకోగలుగుతుంది. ఎలా ఎగురుతుంది ? కొన్ని విషయాలు నీ దృష్టికి మంచిగా ఉన్నట్లు అనిపిస్తాయి కాని నా దృష్టితో నీవు చూడగలిగితే విషయం అర్థం అవుతుంది. అని దేవుని స్వరం వినిన ఆ తల్లి తన జీవితంలో ఎదురు వచ్చిన శ్రమలకు కారణం అర్థం అయ్యింది. మనము కూడా అంతే నాకే ఎందుకు ఇలా జరిగింది అనుకుంటాము తప్ప ఆయన కృపను అర్థం చేసుకోలేము. మనలో ఉన్న కొన్ని లోపాలు, పాపములు అంతత్వరగా మనలను విడిచి వెళ్ళవు ఎప్పుడు అయితే మనం కష్టా గుండా, శ్రమలు లోయలో ప్రయాణం చేస్తామో అప్పుడు ఆ కృప ద్వారా ఎంత ఆదరించబడతామో అర్థం అవుతుంది. పౌలుగారు శరీరంలో ఉన్నముల్లు దేవునిని అడిగిన వెంటనే దేవుడు తీసివేస్తే 2 కొరింధీ 12:7 **– ఎడిటర్**

# TENSION FREE THROUGH MEDITATION



The moment you are in TENSION

You lose your ATTENTION

Then you are in total CONFUSION

And you feel IRRITATION

Then you spoil personal RELATION

There by you don't get CO-OPERATION

Then you make things COMPLICATION

That rises BP as CAUTION

Now you may need MEDICATION

Instead, understand the SITUATION

And try to think of a SOLUTION

To get relief from TENSION

You have to learn spiritual EDUCATION

Which is Soul and God COMMUNICATION

Ultimately, you get real RELAXATION to the mind & body.

MEDITATION IS THE MEDICINE FOR TENSION

Miss. Havilah Pramodini

10th class, Loyola Public School, Guntur.

# WHAT IS LIFE ?

| | |
|---|---|
| Life is a GOAL | ACHIEVE it |
| Life is a CHALLENGE | MEET it |
| Life is a GIFT | ACCEPT it |
| Life is a DUTY | PERFORM it |
| Life is a GAME | PLAY it |
| Life is a Mystery | UNFOLD it |
| Life is a SONG | SING it |
| Life is a PROMISE | FULFILL it |
| Life is a LOVE | ENJOY it |
| Life is a BEAUTY | PRAISE it |
| Life is a SPIRIT | RELEASE it |
| Life is a STRUGGLE | FIGHT it |
| Life is a ADVENTURE | DARE it |
| LIFE is an OPPORTUNITY | TAKE it |

# WINNERS & LOSERS

| | |
|---|---|
| Winners have **dreams** | Losers have **schemes** |
| Winners see the **possibilities** | Losers see the **feasibilities** |
| Winners make it **happen** | Losers **let it happen** |
| Winners make **commitments** | Losers make **promises** |
| Winners always have **a programme** | Losers have **an excuse** |

Winners always have **a part of the answer**

Losers are always **a part of the problem**

Winners see **an answer for every problem**

Losers see **a problem for every answer**

Miss. Havilah Pramodini

# నిత్య సత్యాలు



వందల కోట్లకు అధిపతివైనా
ఒక్క నిమిషం ఆయుష్షు కొనలేవని తెలుసుకో
కోటి కోట్లకు వారసునివైనా
ఊపిరి పోగానే ఊరి బయట పడేస్తారని తెలుసుకో
లక్షాధికారివైనా, బిక్షాధికారివైనా
స్మశానంలో ఇద్దరూ సమానమేనని తెలుసుకో
ప్రపంచం అంతటికి అధిపతివైననూ
నీ ఆయుష్షుకు అధిపతి కాలేవని తెలుసుకో
యావత్ ప్రపంచాన్ని జయించగలిగిననూ
మృత్యువును జయించలేవని తెలుసుకో
కాలం విలువైంది, రేపు అను దానికి రూపులేదు
మంచి పనులు వాయిదా వేయరాదని తెలుసుకో
లక్షలు, కోట్లు, ఉన్నాయని మురిసిపోవద్దు
ఆ లక్షలు నీ వెంటరావని, మృత్యువు నుండి తప్పించలేవని తెలుసుకో
నీవు దాచుకొన్నది జారిపోతుంది – ఇతరులకు సహకరించినది నీ ఖాతాలో
జమఅవుతుందని తెలుసుకో
భోగాలకు ఖర్చు చేసి రోగాలను తెచ్చుకోకు – మంచి పనులకు ఖర్చుచేసి
పుణ్యాన్ని పెంచుకో, ఆ పుణ్యమే నీ రాతను నిర్ణయించునని తెలుసుకో

**సబ్ ఎడిటర్**
**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# THE FORGOTTEN CHILD

One rich couple was celebrating the first birthday of their daughter. The house was decorated. They invited all their friends and relatives. They prepared sumptuous food. At dusk the guests started arriving with gifts. The parents kept the child in a cradle. One lady kept her gift packet in the cradle. Another lady who saw her keeping the gift in the cradle also kept her gift in the cradle. And many followed them.

The cry of the child was suppressed in the loud music coming from the music system. The cradle was filled with gifts. The child was slowly smothered. The rich couple was busy in inviting the guests and entertaining them. At last the party was over. While removing the gifts they found the dead child. How sad to forget the child who was the main object of the function !

The Psalmist wans that the people are forgetting the important things. The forgat His works and His wonders that he had shown them. Ps 78:11.

We should never forget His works. Let us say with David "Bless the Lord O my soul, and forget not all His benefits" Ps. 103 : 2

**Mr. Philip P. Bennie,**

Hyderabad



# యెఫ్తా కుమార్తె

## (తండ్రి మాటను నెరవేర్చిన కూతురు)

యెఫ్తా కుమార్తె పేరు పరిశుద్ధ గ్రంథంలో చెప్పబడలేదు. కాని ఈమే మాదిరికరమైన కుమార్తెగా నిలిచిపోయింది. "ప్రతి సంవత్సరము ఇశ్రాయేలీయుల కుమార్తెలు నాలుగు దినములు గిలాదు దేశస్థుడైన యెఫ్తా కుమార్తెను ప్రసిద్ధి చేయుటకు కద్దు" (న్యాయాధి 11:40). గిలాదు వాడైన యెఫ్తా పరాక్రమశాలి. ఇతడు ఒక వేశ్య కుమారుడైనందువల్ల, తండ్రి స్వాస్థ్యంలో భాగమీయకుండా, ఇతని సహోదరులు తరిమివేశారు. అందువల్ల యెఫ్తా టోబు దేశానికి వెళ్ళి, అక్కడ జీవించాడు. ఇతని కుమార్తె అక్కడనే జన్మించి ఉండవచ్చు. టోబు అంటే ఫలవంతము' అని అర్థం. యెఫ్తా అంటే 'ఎదిరించేవాడు' అని అర్థం. యెఫ్తా దేవునిచేత నియమించబడిన న్యాయాధిపతి.

**దైవభయం గల తండ్రికి కుమార్తె - న్యాయాధి 11 : 1-33**

తండ్రి ఇంటినుండి వెళ్ళగొట్టబడిన యెఫ్తా టోబు దేశములో నివశించాడు. ఇతడు ధైర్యశాలిగా, పరాక్రమశాలిగా పేర్కొనబడ్డాడు. శారీరకంగానే కాక, ఆధ్యాత్మికంగా కూడ యెఫ్తా బలాఢ్యుడు; వీరుడు, అమ్మోనీయుల రాజుతో యెహోవా పక్షాన వాదించాడు. గిలాదువారు అతని దగ్గరకు వచ్చినప్పుడు అతడు ప్రవర్తించిన తీరు చూడండి. "అమ్మోనీయులతో యుద్ధము చేయుటకు మీరు నన్ను గిలాదుకు తిరిగి తీసుకొని పోయిన మీదట, యెహోవా వారిని నాచేతికి అప్పగించిన మీదట నేనే మీకు ప్రధానుడనవుదునా ?" (న్యాయాధి 11:9) అని అంటున్నాడు. తన బలం యెహోవా చేతివల్ల కలిగేదే అని యెఫ్తా చెప్తున్నాడు. దీనినిబట్టి యెఫ్తా దేవునిలో బలవంతుడు అని మనం గ్రహించవచ్చు. అలాంటి తండ్రి లక్షణాలు పుణికిపుచ్చుకుని, తండ్రికి తగిన కుమార్తెగా ఈమె ప్రశస్తస్థానం ఆక్రమించింది. యౌవన కుమార్తెలకు మంచి మాదిరి యెఫ్తా కుమార్తె. తన విశ్వాస జీవితం మన పిల్లలలో కనబడుతుందా?

**తండ్రి మ్రొక్కుబడిని తీర్చిన కుమార్తె - న్యాయాధి 11:39**

తాను జయిస్తే, తన ఇంటినుండి ఎదురొచ్చే దానిని అర్పణగా ఇస్తానని యెఫ్తా మ్రొక్కుకున్నాడు. అయితే తన్ను ఎదుర్కోవడానికి వచ్చిన తన ప్రియ కుమార్తెను చూసినప్పుడు యెఫ్తా గుండె బ్రద్దలైంది. అయితే కుమార్తె జవాబు చూడండి -

"నా తండ్రి, యెహోవాకు మాట ఇచ్చియుంటివా ? నీ నోటనుండి బయలుదేరిన మాటచొప్పున నాకు చేయుము. యెహోవా నీ శత్రువులైన అమ్మోనీయులపై పగతీర్చుకొని యున్నాడని అతనితో ననెను" (న్యాయాధి 11:36). తండ్రి మ్రొక్కుబడిని తీర్చింది. నిజానికి ఆమె అంగీకరించకపోతే తండ్రి దేవునికి అపనమ్మకస్థుడవుతాడు. అర్పణ అనేది బలవంతం మీద చేయడానికి వీలుకాదు. స్వచ్ఛందంగా చేయబడాలి. యెఫ్తా కుమార్తె తన ఇష్టపూర్వకంగానే అర్పించుకుంది.

**పరలోకపు తండ్రికి అప్పగించుకున్న కుమార్తె – న్యాయాధి 11:39**

"గనుక ఆమె తన చెలికత్తెలతో కూడా పోయి కొండలమీద తన కన్యత్వమును గూర్చి ప్రలాపించెను. ఆ రెండు నెలల అంతమున తన తండ్రి యొద్దకు రాగా, అతను తాను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి చొప్పున ఆమెకు చేసెను. ఆమె పురుషుని ఎరుగనేలేదు." (న్యాయాధి 11:28–40). యెఫ్తా మ్రొక్కుబడి చూడండి – "నా ఇంటి ద్వారమునుండి బయలుదేరి వచ్చునదేదో యెహోవాకు ప్రతిష్ఠితమగును లేదా దహనబలిగా దానినర్పించెదననెను" 11:31, 40 ప్రకారము యెఫ్తా కుమార్తె వివాహం చేసుకోలేదు. అనగా ఆమె యెహోవాకు "ప్రతిష్టించబడింది" యెహోవాకు 'నజీరు'గా ప్రతిష్టించబడినది. అలాంటివారు ప్రత్యేకంగా జీవిస్తూ, ద్రాక్షారస మద్యములను మాని, పరిశుద్ధంగా ఉండాలని బైబిల్ చెబుతోంది (సంఖ్యా 6:2–9). విధేయత చూపినపుడు దేవుడు తన నిబంధన స్థిరపరుస్తాడు. అందువల్లనే యెఫ్తా ఆరు సంవత్సరములు ఇశ్రాయేలీయులపై న్యాయాధిపతిగా నియమించబడ్డాడు. దేవుడు మననుండి విధేయత కోరుతున్నాడు. ఇశ్రాయేలు స్త్రీలు ఇప్పటికీ, యెఫ్తా కుమార్తెను బట్టి ప్రలాపిస్తారు. ఆయన కొరకు పనిచేయుటలో ఆయన మాట వినుటలో, ఆయన పిల్లలవలె శరీరానుసారులుగాక, ఆత్మీయ జీవితము కలిగి ఉండుటలో నీవు దేవునికి విధేయురాలిగా ఉన్నావా ? పరిశుద్ధుడైన పౌలు ఇలా అంటున్నాడు "కాబట్టి సహోదరులారా ! పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన వాత్సల్యమునుబట్టి మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను" (రోమా 12:1). మన శరీర, ప్రాణ, ఆత్మలను ఆయన కోరుకుంటున్నాడు. యెఫ్తా కుమార్తె వలె నిన్ను నీవు ఆయనకు అర్పణగా ప్రత్యేకించుకొని ప్రతిష్టించుకోవడానికి సిద్ధంగా ఉన్నావా ?

**సబ్ ఎడిటర్**

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# విలియం కేరి

1761 ఆగష్టు 17న ఇంగ్లండులోని "నార్త్‌హాంప్టన్‌షైర్" అను మారుమూల గ్రామములో ఒక పేదకుటుంబములో జన్మించెను. తన 12వ ఏట చదువు ఆపివేసి, మొదట వ్యవసాయం, తరువాత పాతచెప్పులు కుట్టే పనిచేసాడు. చెప్పులు కుట్టుచూ, లాటిన్, గ్రీకు, హెబ్రీ భాషలను నేర్చుకొనెను. 1779లో తన 18వ ఏట తన స్నేహితుడైన జాన్‌వార్ ఆంగ్లికన్ చర్చిలో మారుమనస్సు పొందెను. దేవుని రాజ్యవ్యాప్తియే తన లక్ష్యంగా పెట్టుకొని, పగలు పాఠశాల నడుపుచూ, రాత్రులు చెప్పులు కుట్టెను. ఆలయములో ప్రసంగించుట, ప్రపంచ పటమును దగ్గర పెట్టుకొని, ప్రార్థన చేయనరాంభించెను. 1785లో మలాటని బాపిస్ట్ చర్చిలో పాస్టరుగా నియమించబడెను. 2 సంవత్సరములు తరువాత అభిషేకింపబడని, హార్వ్‌లాస్ చర్చికి పంపబడెను. నార్త్‌హాంప్టన్ అసోసియేషన్ మిషన్ సభ్యుడుగా ఉండి, అన్యులకు సువార్త అందించే ప్రక్రియ గూర్చి నాయకులతో చర్చించెను. "దేవుడు ఒకవేళ అన్యులను మార్చాలంటే, అది నీ సహాయము లేకపోయినా దేవుడు చేయగలడని"వారు అనతి నిరుత్సాహపరిచిరి. 1791లో నాటింగ్‌హామ్‌లో చారిత్రాత్మక ప్రసంగమును యెషయ 54:2పై చేసి, "దేవుని నుండి గొప్పకార్యాలను ఆశించు, దేవుని కొరకు గొప్పపనులు చేయి" అని చెప్పెను. జాన్ థామస్ అంతకముందే బెంగాల్‌లో బాప్టిస్ట్ తరుపున సేవకు వెళ్ళి, తిరగి వచ్చేస్తున్నందకు తన సేవాదర్శనం భారతదేశంపై పడింది. ఇంగ్లండు సంఘములో ఎవరు భారతదేశమునకు సేవచేయుటకు వెళతారని పిలుపు నివ్వగా, యౌవనస్థుడైన విలియం కేరీ లేచి, నేను వెళతానని చెప్పినప్పుడు అందరూ నమ్మలేదు. ఇది అసాధ్యం అనుకున్నారు.

కేరీ ఇండియా వచ్చినప్పుడు, గంగా నదిలో పిల్లలను బలియివ్వడం, సతీసహగమనం, కుష్ఠువ్యాధిగ్రస్తులను అంటరానివారిగా చూడడం, ఇవన్నీ తీవ్రస్థాయిలో ఉన్నవి. వాటిని రూపుమాపాడు. బాప్టిస్ట్ సొసైటీతో కలసి పనిచేయుటకు ఇష్టపడి, 1973 జూన్‌లో ఒక డచ్ దేశపు ఓడలో ప్రయాణమై నవంబరు 11న కలకత్తాకు చేరెను. కొంతకాలానికి తన ముద్దుల కుమారుడు పీటరు చనిపోయెను. క్రైస్తవ స్నేహితులు ఎవ్వరూలేక, ఒక్కడే అనేక శ్రమలను ఎదుర్కొనవల్సి వచ్చెను. క్రొత్తగా ఇంగ్లండు నుండి విలియం వార్డ్, జాషువా మార్ష్‌మన్ మిషనరీలు వచ్చిరి. కేరితో కలసి కలకత్తాకు సమీపములో ఉన్న సిరంపూర్‌లో బసచేసెను. ఈ ముగ్గురికి "సిరంపూర్ ట్రయో" అనే పేరు కలదు. ఈ ముగ్గురు కలసి సువార్తలను అనువాదము

చేసి, వారిద్దరితోపాటు తెచ్చిన ప్రింటింగ్ మిషన్‌పై ప్రింటింగ్ చేసిరి. 7 సంత్సరముల కృషి తరువాత కృష్ణపాల్ అనే వ్యక్తిని ప్రభువునొద్దకు నడిపించి, గంగానదిలో బాప్తిస్మమిచ్చెను. 1803లో 25మంది, 1825లో 700మంది భారతీయులు బాప్తిస్మం తీసుకున్నారు. వీరికి వారి భాషలో బైబిల్ ఉంటే బాగుంటుందని బైబిల్ అనువాదం చేసి, 1801లో బెంగాలీ భాషలో మొదటిసారిగా నూతన నిబంధనను ప్రచురించెను. కొన్ని వాక్యాభాగాలను 34 భాషలలో ప్రచురించి, పూర్తిగా 6 భాషలలో బైబిలును మరియు 24 ఇతర పుస్తకాలను అనువదించెను. అనువాద ఫలితంగా, ఫోర్ట్ విలయం కళాశాలలో ప్రొఫెసర్‌గా నియమించబడి, సంస్కృతం, బెంగాలీ మరాఠీ భాషలను 30 సంవత్సరాలు బోధించెను. అక్కడ వచ్చే రాబడితో డిక్షనరీలను, గ్రామర్ పుస్తకాలను తయారుచేసెను. 1812లో గొప్ప అగ్ని ప్రమాదంలో అనువాదము చేసిన ఒక బైబిల్ కాగితలములు, పుస్తకములు, ప్రింటింగ్ పేపర్, సమస్తమునూ కాలిపోయినవి. అయిననూ విశ్వాసము సన్నగిల్లకుండా, పట్టుదలతో మరలా తన పనిని సాగించెను. ఇంగ్లండు రాణికి విలియంకేరీని ఒకరు పరిచయం చేసారట. ఈయనే చెప్పులు తయారుచేసే విలియంకేరీ అని చెప్పారట. రాణీ కూడా వ్యంగ్యంగా చెప్పులమ్ముకునే విలియం కేరీ ఈయనేనా ? అని అనగా, అప్పుడు విలియం కేరీగారు ఇలా అన్నారట, “నేను చెప్పులు తయారుచేసేవాడిని కాదమ్మా! పాత చెప్పులు రిపేరు చేసేవాడను మాత్రమే”, అని చెప్పారట. ఆయన భారతదేశం వచ్చి, చెప్పులు కుట్టుకుంటూ, సేవచేసాడు. మన చెప్పుల షాపుముందు "Don't talk about William Carey, but Talk about the God of William Carey" అని వ్రాసి ఉంచాడు. 1819లో సిరంపూర్ కాలేజ్‌ని స్థాపించెను. భారతీయులకు ఇదే మొట్టమొదటి క్రైస్తవ కళాశాల. భారతీయులతో భారతేదేశమును క్రీస్తు కొరకు జయించవలెనని కోరుకొనెను. 1829లో సమాజములో ఉన్న బాల్య వివాహములు, సతీసహగమనము, శిశు బలులు, మొదలగు రూపుమాపి, వారికి సువార్త నందించెను. కేరీగారి జీవితములో 24 భాషలలో పూర్తి బైబిలును, 40 భాషలలో క్రొత్తనిబంధన గ్రంథములను తర్జుమా చేసి, ప్రింట్ చేయించెను. 1834లో మరణించగా, 1996లో భారతరాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ ఈయన పేరుపై పోస్టల్ స్టాంపును విడుదలచేసెను.

**సబ్ ఎడిటర్**

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# సాక్ష్యములు

1. పద్మరెడ్డి – హైద్రాబాద్. నా పేరు పద్మరెడ్డి, హైద్రాబాద్‌లో నివాసముంటున్నాను. ఎన్నో సంవత్సరముల నుండి మేము కొన్న స్థలమునకు సంతకం పెట్టలేదు. కేవలం “తొలకరి వాన’ వాక్యం విని పాస్టర్ మార్త జేసుదాస్ గారు వారి యొక్క ప్రార్ధన బృందం ప్రార్థించారు. రామలక్ష్మీ అనే వ్యక్తి సంతకం పెట్టింది. సమస్త ఘనత దేవునికే చెల్లును గాక !
2. కిరణ్ కుమార్ – రామన్న పేట : భీమా సిమెంట్స్ కంపెనీ లాక్ అవుట్ అయ్యింది. నా కొరకు పాస్టర్ జేసుదాస్, మార్త జేసుదాస్ గారు ప్రార్థన బృందం 5 గం॥ ల నుండి 6 గం॥ల వరకు జరిగే ప్రార్థనలో ప్రార్థించారు. కంపెనీ రన్ అవుతుంది. నా ఉద్యోగం నేను చేసుకుంటున్నాను. దేవునికే మహిమ కలుగును గాక !
3. గర్భఫలం లేని బిడ్డల కొరకు ప్రార్థించగా దేవుడు ఎంతో మందికి గర్భదోషాలను కడిగి, వారిని జ్ఞాపకం చేసుకొని గర్భఫలం అనుగ్రహించాడు.

## జన్మదిన శుభాకాంక్షలు



1. మే నెల – 21 రెవ. జేసుదాస్ కోపూరి
2. జూన్ – 13, ప్రభాకర్ మంటి
3. జూన్ – 17, అమ్రిత మైదుకూరి

### మీరుకూడ పాలి భాగస్తులు ఎందుకు అవ్వకూడదు?

“తొలకరి వాన” టి.వి. పరిచర్య అనేకమందికి ఆశీర్వాదకరంగా ఉన్నది ఈ పరిచర్యలో మీరు పాలిభాగస్థులు అవ్వండి అనేక ఆత్మలను రక్షించడానికి మీ వంతు సహకారం అందించండి స్పాన్సర్ చేయాలనుకుంటున్నవారు మమ్ములను సంప్రదించగలరు
మా ఫోన్ నెం. 9052415719, 9391130945

- డిశంబరు 22వ తేది సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనముగా జరిగాయి. రెవ. జీవన్ కుమార్ ఏలూరు, ప్రభు మోజెస్ హైదరాబాద్, ప్రత్తిపాడు నియోజక వర్గ ప్రెసిడెంట్స్ ఆధ్వర్యంలో స్తుతి ప్రార్థన మందిరములో జయకరముగా జరిగాయి.



**"యేసే జవాబు" పత్రిక కావలసిన వారు మాకు ఫోన్ చేయండి లేదా మీ అడ్రస్‌ను SMS చేయగలరు**

*If undelivered returns to*

Our Address :

**K. JESUDAS PASTOR**

**Praise Prayer Fellowship**

Ankireddy Palem,

GUNTUR-5, A.P, India

Ph: 9052415719, 9391130945

**ఆరాధన సమయములు :**

ఉదయకాలపు ప్రేయర్ సెల్ : ఉ॥ 5గం.

ఆదివారం ఉ॥ 8 గం॥ సండేస్కూలు

ఆదివారం ఉ॥ 11 గం॥ ఆరాధన

బుధవారం స్త్రీలకూడిక రాత్రి 8 గం.

శనివారం రాత్రి 8 గం విజ్ఞాపన కూడిక

ప్రతినెల 2వ శుక్రవారం

ఉ॥ 11 గం ఉపవాస కూడిక

Mail ID : marthakopuri@gmail.com

Youtube : Tolakarivaana T.V. programme by Martha Jesudas

Face Book : mathajesudas, marthakopuri